

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 224 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 11, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# "ఎవరెస్టు "శిఖరాలకు ఉరితాడు

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్ర గురుకులాలకు అగ్రవర్ణానికి చెందిన ఐఏఎస్ అధికారినిని కార్యదర్శిగా నియమించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని డాక్టర్ బరగెల శివ. తీవ్రస్థాయిలో మండిపడ్డారు.గురుకులాలలో విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.విద్యార్థుల చావు కేకలు గురుకులాల విద్యా కార్యదర్శికి ఎందుకు వినిపించడం లేదన్నారు.18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో సుమారు 98 మంది గురుకుల విద్యార్థులు మరణించినట్లు ఘనంగాలు వెల్లడిస్తున్నాయన్నారు.ఒక్క మరణంపై కనీసం విచారణ సాగకపోవడం ఎంతో బాధాకరమన్నారు.ఎస్సీ ఎస్టీ బిడ్డలు గురుకులాలలో వసతి లభిస్తుందని విద్య లభిస్తుందని క్రమశిక్షణ లభిస్తుందని జీవితాలు బాగుపడతాయని అడ్మిషన్స్ పొందుకొని చదువుకుంటుండగా నాటి ఆశలు నేడు కనుమరుగయ్యే ప్రమాదం కనిపిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకొస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పూర్తి కావడానికి సరిగ్గా ప్రభుత్వ కాలపరిమితి

- మిగతా 2లో..








డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

తక్కువ కులానిపై కక్ష సాధింపులు ఎవరివి

విద్యా విధానంలో ఎవరెస్టు స్థాయిని చేరువైన విద్యార్థులపై ఇంత వివక్షానా

సుమారు 98 మంది గురుకుల విద్యార్థులు మరణించినట్లు సమాచారం

మానసిక వేధింపులకు బలౌతున్న విద్యార్థులు

విద్యార్థులతో హాస్టల్స్ పనులు చేయిస్తున్నారు

విద్యా కమిషన్ ఏర్పాటు విద్యార్థుల మేలు కోసమా కీడు కోసమా

గతంలో ఉన్న విద్య కన్నా మెరుగేం చేస్తున్నారో వివరించండి

ఎస్సీ ఎస్టీలపై నిరంతరంగా కొనసాగుతున్న కక్ష సాధింపు చర్యలు

ఎస్సీ ఎస్టీ కమిషన్ విద్యార్థుల పక్షమా ప్రభుత్వం పక్షమా

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ గురుకులపై దాడి చేస్తున్నాయా.?

డాక్టర్ బరిగెల శివ

# ఢిల్లీకి చేరిన కర్నాటకం

## తానే ఐదేళ్లు సిఎంగా ఉంటానని సిద్దూ ప్రకటన

**న్యూఢిల్లీ,జూలై10(జై భీమ్ న్యూస్):**

కర్నాటకం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలో సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో సీఎంగా ఐదేళ్ల పాటు– తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. కర్నాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగాహానాలను కొట్టిపారేశారు. ప్రస్తుతానికి కర్నాటక సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు– జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైంలైన్ లేదా సూచనలు ఏవీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. తాను రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరారని, అయితే ఇప్పటివరకూ దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని ఆయన తెలిపారు.

# మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో దర్యాప్తు ముమ్మరం

### 9 పబ్స్‌పై కేసులు నమోదు..నోటీసులు జారీ

**హైదరాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్):**

మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమానులతో సంబంధాలు ఉన్నట్లు– సమాచారం. మూడు పబ్స్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. అయితే, పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్స్ కు చెందిన యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. అయితే, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసినట్లు– తెలిపారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు– సూర్య పేర్కొన్నారు.

# 42శాతం బిసి రిజర్వేషన్ల అమలు


అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్

ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ

తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం

వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం





# ప్రియుడి మోజులో పడి తల్లితో కలిసి కన్నతండ్రిని హత్య చేసిన కూతురు

వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని దారుణం

కల్లులో నిద్రమాత్రలిచ్చి, దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య

క్యాబ్‌లో తరలించి ఎదులాబాద్ చెరువులో పడేసిన వైనం

సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు

ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

# ఎస్సారెస్పీ కాలువ కబ్జా

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా


# ఎవరెస్టు 'శిఖరాలకు' ఉరితాడు

మొదటి పేజీ తరువాయి

సరిపోయే ఆస్కారం ఉందన్నారు.అప్పటి వరకైనా గురుకులాలను అభివృద్ధి చేస్తూ ఎస్సీ ఎస్టీ విద్యార్థు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ప్రభుత్వం పిల్లలపై శ్రద్ధ చూపకపోవడం బాధాకరమన్నారు.గురుకులాల నాశనానికి కార్యదర్శి కారణకాదా అంటూ దళిత బిడ్డలు గిరిజన బిడ్డలు దళిత గిరిజన విద్యార్థి సంఘాలు మేధావులు పతాక స్థాయిలో విమర్శిస్తున్నారన్నారు.ఎస్సీ ఎస్టీలపై నిరంతరంగా కొనసాగుతున్న కక్ష సాధింపు చర్యలు అధికారుల పనేనానంటూ అలాంటి అధికారులను నియమించిన ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు.గురుకులాలలో చదువుకుంటున్నది కేవలం ఎస్సీ ఎస్టీ బిడ్డలేనని అలాంటి విద్యార్థుల భవిష్యత్ నిర్మాణం గురుకుల విద్యా కార్యదర్శి చేతిలో ఉంటుండగా అగ్రవర్ణ కులానికి చెందిన ఐఏఎస్ అధికారినిని ఎస్సీ ఎస్టీ గురుకులపై పెత్తనం చేయడానికి నియమించారా.... అభివృద్ధి చేయడానికి నియమించారా....ప్రభుత్వానికే పట్టింపు లేదన్నారు.గతంలో గురుకులాలు అంటే కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలు కూడా విపరీతంగా భయపడేవన్నారు.ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఘన చరిత్ర కేవలం గురుకుల విద్యార్థులకే దక్కిందన్నారు.అంతటి ప్రతిభా కనబరిచిన విద్యార్థులు గురుకుల విద్య వ్యవస్థలను ఎవరెస్టు శిఖర స్థాయికి తీసుకెళ్లగా నేడు గురుకులాల్లో కొనసాగుతున్న విద్యావ్యవస్థ ఎవరెస్టు శిఖర స్థాయిలో వురితాళ్లు బిగించబడి బోరుణ విలపించే స్థాయికి దిగజారిందన్నారు.అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలపై యజమానుల కుట్రలు ఊహకందని విధానంలో కొనసాగుతుండగా అధికారులు నాయకులు ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుండడం పేద విద్యార్థుల, ఎస్సీ ఎస్టీ బిడ్డల దినస్థితిని దిగజారుడు స్థితిలోనికి నెట్టివేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం గురుకులాలకు వ్యతిరేకంగా స్థాపించబడే ఆస్కారం ఉందని మేధావులు అంటున్నారన్నారు.లక్షల సంఖ్యలో గురుకులాల్లో విద్యను కొనసాగిస్తున్న ఎస్సీ ఎస్టీ బిడ్డల భవిష్యత్తు ఎటు పోతుందో అర్థం కాకుండా పోతుందన్నారు.ఇదంతా కేవలం ప్రతిపక్ష నాయకులపై గతంలో గురుకుల కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో గురుకులాలపై కక్షలు మొదలయ్యాయని అందులో భాగంగానే ఎస్సీ ఎస్టీ ఉన్నతాధికారి గురుకులాలకు కార్యదర్శిగా ఉండవలసి ఉండగా కేవలం కక్ష సాధింపుల కోసం అగ్రవర్ణాలకు చెందిన అధికారులను నియమించి కొనసాగిస్తూ పేద బిడ్డల జీవితాలతో చెలగటలాడుతున్నారన్నారు. విద్యా కమిషన్ చైర్మన్ గురుకులాలకు అనుకూలమా వ్యతిరేకమా స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి విద్య కమిషన్ ఏర్పాటు చేయబడగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభకు కొదవలేని పేద విద్యార్థులు గురుకులాల్లో చదువుతుండగా వాటిని బలోపేతం చేయాల్సిన విద్య కమిషన్ చైర్మన్ గురుకులాలకు వ్యతిరేకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాలని సూచించడంలో దాగున్న ఆంతర్యమేందో బయట పెట్టాలన్నారు.విద్యార్థులతో గురుకుల హాస్టల్స్ లలో పనులు చేయించుకునే స్థాయికి గురుకుల విద్యా వ్యవస్థను దిగజార్చడం భరించరాని మోసమన్నారు.సీనియర్ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులలో ఎస్సీ ఎస్టీలే లేనట్టుగా వారంతా గురుకులాల విద్యాసంస్థలను బలోపేతం చేయడానికి అక్కరకు రారా అంటూ సూటిగా అడిగారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ఎక్కువ సొమ్ము కాంట్రాక్ట్ రూపంలో దుబారాగా ఖర్చు చేయబడే ఆస్కారం ఉందని గుర్తుకు చేశారు.ప్రస్తుతం గురుకులాల కార్యదర్శిగా కొనసాగుతున్న సీనియర్ ఐఏఎస్ అధికారిని అలుగు వర్షిని తన పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు ఎన్ని గురుకులాలను సందర్శించారో,ఎన్ని గురుకులాలను పర్యవేక్షించారో ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉందన్నారు.గురుకులాల్లో కొనసాగిస్తున్న మెనూల ఆధారంగా అవినీతి ఎక్కువగా జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయన్నారు.గురుకులాలు ఉత్సాహంగా కొనసాగిన సందర్భాల్లో అనగా 2015 నుండి 2022 వరకు ఇంచుమించు 80 నుండి 90 లక్షల మంది విద్యార్థులు గురుకులంలో చదువుకున్నట్లు చరిత్రలు చెబుతున్నాయన్నారు.అదే కాలంలో ఇంచుమించు 5,000 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎస్సీ ఎస్టీ కులం నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్నతమైన విశ్వవిద్యాలయాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం కోసం సిద్ధపడుతుండడంతో పాటు ప్రైవేట్ రంగాన్ని ఐటి రంగాన్ని శాసిస్తున్నారన్నారు.పరిణితి చెందిన విద్యను కొనసాగించిన విద్యార్థులు దేశస్థాయిలో అన్ని శాఖల్లో రాణిస్తున్నారన్నారు.అలాంటి అభివృద్ధిని సాధించిన గురుకులాలు నేడు పతనావస్థ స్థితిలోనికి నెటివేయబడుతుండడం మీద విద్యార్థుల జీవితాలను నాశనం చేయడమేనన్నారు.కులం తక్కువోల్లనే కారణం చేతనే విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత చదువులు చదువుకోకుండా అడ్డుపడుతున్నారని దానివల్ల ఎస్సీ ఎస్టీ కుల సంఘాల మేధావి వర్గం తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు.ప్రపంచవ్యాప్తంగా అత్యంత గొప్ప సంక్షేమం ఏదైనా ఉందంటే అది కేవలం విద్య సంక్షేమనన్నారు.గురుకులాలలో అకస్మాత్తుగా చనిపోతున్న విద్యార్థుల చావుల పట్ల విచారణ చేయకపోవడం ఎంతో విచారకరమన్నారు.చాలా గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ జరుగుతుండడం విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యాల పాలవుతుండడం అధికారులు పట్టించుకోకపోవడంతో పాటు ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడంలో కారణాలు ఏమిటంటే ప్రశ్నించారు.అందరూ అయ్యో పాపం అని పరామర్శించే వారే తప్ప గురుకులాల అభివృద్ధిని దగ్గరుండి పరీక్షించి అభివృద్ధి చేద్దామనే మనస్తత్వం ఎంతమందికి ఉందని ప్రశ్నించారు.విద్యార్థుల చావులపై విచారణలు ఉండవా అంటూ ఇది ప్రభుత్వాలను, పోలీసు అధికారులను గురుకులాల ఉన్నతాధికారులను తెలంగాణ రాష్ట్ర గురుకులాల కార్యదర్శిని సూటిగా ప్రశ్నించారు.అగ్రవర్ణాల పిల్లలకు ఒక న్యాయం దళిత గిరిజన బిడ్డలకు ఒక న్యాయమా అంటూ నిలదీశారు.గురుకులాలపై కొనసాగుతున్న కుట్రేవరిదో కానీ రాష్ట్రమంతా ఆలోచనలో పడిందన్నారు.ఒకవైపు గురుకులాలపై మాజీ కార్యదర్శి విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రస్తుత బీఆర్ఎస్ నేత గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు జరుగుతున్న తీవ్ర అన్యాయాల పట్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికిని గురుకులాల కార్యదర్శి ప్రభుత్వ పెద్దలు కనీసం సహాయక చర్యలు చేపట్టకపోవడం ఎంతో అవమానకరమన్నారు.పేద బిడ్డల జీవితాలను పేద వర్గాలకు చెందిన మంత్రులు కూడా పట్టించుకోకపోతే రాజకీయాలు పదవులు అధికారాలు ప్రభుత్వాలు ఉండేందుకన్నారు. రహస్యంగా జరుగుతున్న కుట్రలో భాగంగానే గురుకులాలపై కక్షగట్టి పతనం చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.త్వరలో గురుకుల విద్యార్థులకు జరుగుతున్న తీవ్ర నష్టం పట్ల ప్రాణ నష్టం పట్ల విద్యా నష్టం పట్ల ఆర్థిక నష్టం పట్ల బాల కార్మికుల పనితనాన్ని కొనసాగిస్తున్న విధానాల పట్ల పెద్ద ఎత్తున ఉద్యమాలు జరగబోతున్నాయని సూచించారు.తక్షణమే అగ్రవర్ణ జాతులకు చెందిన కార్యదర్శిని తొలగించి ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఉన్నతాధికారిని నియమించి గురుకులాలు కాపాడాలని కోరినారు.లేనిపక్షంలో లక్షల్లో చదువుకుంటున్న గురుకులల విద్యార్థుల పిల్లల భవిష్యత్తు ఉసురు గురుకులాలను నాశనం చేస్తున్న వాళ్లకు తగిలే ఆస్కారం ఉందన్నారు.గురుకులాలను కాపాడుకోవడం పేద విద్యార్థుల భవిష్యత్తును నిర్మాణం చేపట్టబడే విధంగా అన్ని పార్టీలు ఏకమై ముందుకు వచ్చి పోరాటం చేయాలన్నారు.కుల రాజకీయాలు నిర్మూలించబడి పేద బిడ్డల బతుకులు బాగుపడాలన్నారు.ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గంలో ప్రపంచాన్ని తలదన్నేలాంటి మేధావి వర్గం ఉన్నదన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.మేధావులారా కదలిరండి గురుకులాలను కాపాడుకుందాం అంటూ పిలుపునిచ్చారు.

# ఎస్సారెస్పీ కాలువ కబ్జా




తేది: [illegible]/07/2024

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ వరంగల్ గారికి


నమస్కరించి వ్రాయునది ఏమనగా

అయ్యా!

విషయం: కల్లెడ గ్రామంలో సర్వేనెంబర్ 39 అసైండ్ భూమి గురించి.

మేము కల్లెడ గ్రామ SC కులస్తులము మాకు ఇంతకు ముందు కల్లెడ గ్రామ శివారులో సర్వే నెంబర్ 39లో మా కులస్తులకు అసైండ్ భూమి పట్టాలు ఇచ్చినారు. ఇట్టి సర్వే నెంబర్ 39లో కొంత భూమి ఇతరులు ఆక్రమించుకొని వేరే వారికి రియల్ ఎస్టేట్ చేయుటకు అమ్మ చూపుతున్నారు. మేము వారిని అడ్డు కొనినాము.

కావున తమరు వెంటనే సర్వేనెంబర్ 39ను సర్వే చేయించి ఎవ్వరి హద్దులు వారికి నిర్ణహించ గలరని ప్రార్థన మరియు కొంత మందికి అలట్ మెంట్ [illegible]






**అనేక సార్లు మండల జిల్లా అధికారులకు గ్రీవెన్స్ లో ఫిర్యాదు**

**నిద్ర మత్తులో ఇరిగేషన్ అధికారులు**

**మామూళ్ల మాయాజాలం లో కొందరు ప్రభుత్వాధికారులు**

జై భీమ్ న్యూస్(పర్వతగిరి)

మండలంలోని పర్వతగిరి చౌటపల్లి గ్రామ రెవిన్యూ శివారు నుండి గొరుగుట తండా,జగ్గు తండా మీదుగా పర్వతగిరి రిజర్వాయర్ పక్కనుండి కల్లెడ గ్రామం వరకు ఉన్న ఎస్సారెస్పీ కాలువ కల్లెడ వడ్లకొండ మల్లయ్య బాయి వద్ద నుండి ఊర చెరువు వరకు కెనాల్ కాలువను పూర్తిగా మూసివేసి పక్కనుండి పైప్లైన్ వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా రెండున్నర ఎకరాలకు పైగా కబ్జా చేశారని గతంలో ఎన్నోసార్లు మండల అధికారులకు మరియు జిల్లా కలెక్టర్,రెవిన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయగా స్వయంగా కలెక్టర్ వచ్చి పరిశీలించి కూడా ఇప్పటివరకు పట్టించుకునే నాధుడే లేడని రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ఆ కాలువను పునరుద్ధించాలని ఇటీవల మండలంలో రిజర్వాయర్ తూము కాలువ నుండి ఇరువైపుల బాట వేయాలని రైతులు ఫిర్యాదు చేయగా పంట కాలువకు ఇరువైపులా 6 ఫీట్ల భూమిని కేటాయించి దారిని తీశారని అలాగే ఇప్పుడు ఎస్సారెస్పీ కాలువకు సంబంధించిన కెనాల్ ను కూడా పూడిక తీయించి ఎస్ఆర్సిపి కాలువ నీళ్లను కల్లెడచెరువులో కలపాలని మామూళ్ల మాయాజాలం లో కొందరు ప్రభుత్వాధికారులు ఉండి పతంగా నేను నడిపిస్తున్నట్లు ఇప్పటికైనా అధికారులను నిద్రమత్తును విడాలని స్థానికులు కోరుతున్నారు.

**విచారణ చేసి నివేదిక సమర్పించాం-ఎమ్మార్వో వెంకటస్వామి..**

కల్లెడ ఎస్సారెస్పీ కాలువ కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు అందాయి. జిల్లా అధికారులకు గ్రీన్వెల్స్ లో కూడా ఫిర్యాదులు చేసిన మేరకు విచారణ చేయడం జరిగింది. ఎస్సారెస్పీ కాల్వ భూసేకరణ కింద రైతుల దగ్గర నుండి స్వీకరించిన భూముల రిజిస్ట్రేషన్ నెంబర్లు ఉన్నాయో అవి ఎవరి పేరు మీద బదిలీ కాలేదు. జిల్లా ఉన్నతాధికారులకు ఇక్కడి పరిస్థితి వివరించి రిపోర్టు చేయడం జరిగింది.అధికారుల నుండి వచ్చిన సమాచారం మేరకు కాల్వ కబ్జా విషయమై ఎస్ఆర్ఎస్పి అధికారులకు ఇరిగేషన్ అధికారులకు తదుపరి చర్యలు నిమిత్తం రిపోర్టు పంపించడం జరిగింది. ఎస్సారెస్పీ అధికారులు కాలువ కబ్జా అయిన మరమ్మత్తులు ఉన్న వారిదే బాధ్యత ఉంటుంది అని పర్వతగిరి మండల తాసిల్దార్ వెంకటస్వామి అన్నారు.

# జగన్మోహన్ రావు తదితరులకు రిమాండ్

**చర్లపల్లి జైలుకు తరలించిన పోలీసులు**

**హైదరాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్ష ఎన్నికలో అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. వారిని అరెస్టు చేసినట్లు సీఐడీ గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, సునీల్, రాజేందర్ యాదవ్, కవితకు వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడైనట్లు సీఐడీ చెబుతోంది. అలాగే అవినీతి కూడా జరిగినట్లు తేల్చింది. ఈ క్రమంలో వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నలుగురిని చర్లపల్లి జైలుకు తరలించగా, కవితను చంచల్‌గూడా మహిళా జైలుకు తరలించారు.

# పెన్షన్ డబ్బుల కోసం కిరాతకం

**తల్లిని బండరాయితో మోది హత్య**

**నిజామాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్) :**

పింఛన్ డబ్బుల కోసం తల్లిని ఓ దుర్మార్గ కుమారుడు హత్య చేసాడు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని వర్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మోస్రా మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గొల్ల సాయవ్వ (57) కుమారుడు గొల్ల సాయిలు తల్లి పింఛన్ డబ్బుల విషయంలో గొడవ పడి డబ్బుల ఇవ్వకపోవడంతో తల్లిని బండరాయితో తల, ఛాతి, కడుపు మీద బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సాయవ్వను బోధన్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి వైద్యులు పరీక్షించగా ఆమె అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలి చెల్లెలు కొడుకు జెట్టి మహేష్ పోలీసులకు ఫిర్యాదు మేరకు వర్ని ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# 42శాతం బిసి రిజర్వేషన్ల అమలు

**అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్**

**ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ**

**తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం**

**వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం**

హైదరాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్):

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామన్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

# సంపాదకీయం

## జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపా యాలు కల్పించ లేక సతమతమవుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్ఠికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరి ణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండటమని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డీ తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగుతున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతట అవే పెరుగుతాయని గుర్తించాలి. ప్రతి కుటుంబం తమకు తాముగా జనాభా నియంత్రణకు కట్టుబడాలి. ప్రభుత్వాలు జనాభా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలి. లేకుంటే మరో పదేళ్లలో ఈ సమస్యను పరిష్కరిచలేని దశకు చేరుకోగలం.

## సికింద్రాబాద్ బోనాల జాతర

**రెండ్రోజుల పాటు వైన్స్ మూసివేత**

**హైదరాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్):**

సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాలను పురస్కరించుకని రెండు రోజుల పాటు- వైన్ షాపులు బంద్ చేస్తున్నట్లు పోలీస్ శాఖ వెల్లడించింది. హైదరాబాద్ మహానగరంలోని సికింద్రాబాద్‌లో బోనాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించింది. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జులై 13వ తేదీ ఉదయం 6:00 నుండి 15వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ హైదరాబాద్ పరిధిలోని వైన్స్ షాపులు, బార్లు బంద్ ఉంటాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి జాతర (బోనాలు) సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. సెంట్రల్ జోన్ పరిధిలో గాంధీ నగర్ డివిజన్.. అలాగే ఈస్ట్ జోన్ పరిధిలో చిలకలగూడ డివిజన్‌లోని చిలకలగూడ, లాలాగూడ, వారాసిగూడ.. అదే విధంగా నార్త్ జోన్ పరిధిలో బేగంపేట డివిజన్, గోపాలపురం డివిజన్ పరిధిలో గోపాలపురం, తుకారాం గేట్, మారేడుపల్లితోపాటు- మహంకాళి డివిజన్ అంటే.. మహంకాళి, రామ్‌గోపాల్‌పేట, మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపులన్నీ మూసి ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో వివరించారు. ఆషాఢ మాసం ప్రారంభమైంది. తెలంగాణలో బోనాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బోనాలు నేపథ్యంలో ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది.

# నదీజలాల సద్వినియోగంపై చర్చించాలి !

**పరస్పర అవగాహనతో కార్యాచరణ**
**వృథా నీటిపై చర్చలతోనూ సత్ఫలితాలు**

**అమరావతి/హైదరాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్):**

ఇరు రాష్ట్రాల మధ్య నదీజలాల విషయంలో స్పష్టమైన అవగాహనకు రావాల్సి ఉంది. నదీజలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఉమ్మడిగా ప్రాజెక్టుకులను నిర్మించుకోవడం, నిర్వహించుకోవడం అవసరం.అలాగే వాన నీటిని ఒడిసి పట్టుకోవడంలో ఇరు ప్రభుత్వాలు శ్రద్ద చూపాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాననీటిని వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దంచేయాలి. ఇటీవల కృష్ణా,గోదవారి బోర్డుల్లో పరస్పర ఫిర్యాదులతో నీటి పంచాయితీలను కొనసాగించారు. తాజాగా బనకచర్ల పేరుతో పంచాయితీ మొదలయ్యింది. ఇలా ఎవరిక వారు కాకుండా, కలసి నదీజలాల సద్వినియోగంపై ఇరు రాష్ట్రాలు చర్చించాలి. ఉమ్మడి ప్రయోజనాలు ఆశించాలి. పరస్పర నిందలతో లాభం లేదని గుర్తించాలి కృష్ణ, గోదావరిల నుంచిచుక్కనీరు సముద్రంలో కలవకుండా చూసుకోవాలి. అంతేత్ప రాజకీయప్రయోజనాల కోసం పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడం తగదు. ఇది వాంఛనీయం కూడా కాదు. ఇటీవల మరోమారు తెలుగు రాష్ట్రాల సిఎంలు కూర్చుని విభజన సమస్యలను ప్రస్తావించారు. పరస్పర అవగాహనతో ముందుకు పోతామని ప్రకటించారు. అదే సందర్భంలో జలవనరుల విసయంలో పరస్పర అవగాహన అవసరం. సున్నితమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సుహృద్భావం ఉండాలే తప్ప రెచ్చగొట్టే విధానాలు సరికాదు. విపక్షాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే పరిస్థితి రాకుండా చూడాలి. ఉభయ ప్రభుత్వాలు వీలున్నంత త్వరగా సామరస్యంగా జల వివాదాలను పరిష్కరించుకుని ఇటు రాయలసీమ అటు తెలంగాణలోని కరువు ప్రాంతాలకు నీటిని తరలించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. ఇందులో ప్రదానంగా గోదావరి, కృష్ణల నుంచి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వినియోగించడంపై నిపుణులతో చర్చించాలి. విభజనకు ముందువరకు కలసి వున్న మనం ఇప్పుడు జగడాలు పడడం తగనిపనిగా పాలకలు,రాజకీయ పార్టీలు,నేతలు గుర్తించాలి. సమస్యలను ఎగదోసే రాజకీయ పార్టీల నేతల తీరును ఎండగట్టాలి. పొరుగు రాష్ట్రాలతో గొడవలు వద్దనుకుంటున్న ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు ఈ విషయంలో హుందాగానే ఉంటున్నందున సమిష్టిగా సమస్యలను పంచుకోవాలి. తెలంగాణ మంత్రులు కూడా సంయమనంతో సమస్యలను చర్చించాలి. ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో మన బంధాలు బలపడాలి. ప్రభుత్వాలు తమ వాటా నికర జలాలకు కట్టుబడి ఉంటూ, మిగులు జలాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప భావోద్వేగాలు రెచ్చ గొట్టడం వాంఛనీయం కాదు. నిజానికి కృష్ణా,గోదావరి చివరి బేసిన్‌లో ఉన్నవి తెలుగు రాష్ట్రాలే. ఈ రెండు రాష్ట్రాలు ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాల అన్నది నిర్ణయించుకోవాలి. దీనిద్వారా ఇరు రాష్ట్రాల రైతాంగం బాగుపడుద్ది. సముద్రంలోకి నీరు వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రాజెక్టులను నిర్మించకునే అవకాశాలను పరిశీలించాలి. ఘర్షణల వల్ల నష్టపోయేది రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలే అని గమనించాలి.కేంద్రం కూడా బోర్డులు ఏర్పాటు చేసినా ఫలితం కానరావడం లేదు. సమస్యలను పెద్దవిగా చేయకుండా పరిష్కరించే మార్గాలను చూపుతూ శాశ్వతంగా సమస్యలకు చెక్ పెట్టగలగాలి. ఆల్మట్టి,నారాయణపూర్ ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నది కిందనున్న ప్రాజెక్టులకు ఇప్పటికే నీరు సక్రమంగా అందడం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్రలకు కేటాయించిన అదనపు జలాలను వారు వినియోగించుకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు మిగులు జలాలు కాదుకదా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలకు కూడా గ్యారంటీ ఉండదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కృష్ణాజలాల్లో తమ వాటాగా ఉన్న నికరజలాలకు గ్యారంటీని పొందడంతో పాటు బచావత్ ట్రిబ్యునల్ చెప్పిన పద్ధతిలో మిగులు జలాలను వినియోగించుకునే హక్కును తెలుగు రాష్ట్రాలు కాపాడు కోవాలి. ఇందుకోసం ముందుగా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసం, అవగాహన ఉండాలి. ఇరు రాష్ట్రాలు ఉమ్మడిగా కేంద్ర పెత్తనాన్ని ఎదుర్కోవలసి ఉంది. ఎవరివాటాలను వారు వాడుకునే విధంగా నడుచుకోవాలి. వివాదాన్ని కేంద్రమే పరిష్కరించాలని కోరడమనేది శత్రువుకు జుట్టు ఇచ్చినట్లు అవుతుంది. నీటి సమస్యలు భావోద్వేగాలను తీవ్రతరం చేయడం సరికాదు. అనేక సమస్యలను పరిష్కరించ లేని కేంద్రం ఇక జల వివాదాలను సరిదిద్దుతుందన్న నమ్మకం లేదు. అందువల్ల ఉన్న ఒప్పందాల మేరకు నడుచుకునే విధంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూర్చుని మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. పోతిరెడ్డిపాడు నుంచి కిందకు పూర్తిస్థాయిలో నీరు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులు నీళ్లు ఉండాలి. శ్రీశైలంలో పూర్తి నీటి మట్టం 885 అడుగుల నీళ్లు ఉన్న రోజులు గత 20 ఏళ్లలో ఏడాదిలో 20 నుంచి 25 రోజులు కూడా లేవు. ఇలాంటి సమయంలో పోతిరెడ్డిపాడుకు పూర్తి స్థాయిలో నీటిని తీసుకెళ్లలేని పరిస్థితి. మరోవైపు పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి సామర్థ్యం పెంచి 800 అడుగులలోపే నీటిని తీసుకునే వెసులుబాటు తెలంగాణకు ఉందంటున్నారు. 796 అడుగుల వద్దే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. 800 అడుగుల్లోపు లోనే మీకు కేటాయించిన నీటిని వాడుకుంటే తప్పులేనప్పుడు.. 881 అడుగులు ఉంటే తప్ప నీళ్లు వాడుకోలేని పరిస్థితి మాకున్నప్పుడు.. మేం 800 అడుగుల వద్దే మాకు కేటాయించిన నీటిని తీసుకోవడంలో తప్పేముందని ఎపి అధికారులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ విషయాలపై స్పష్టత రావాలి. అలాగే రాజకీయంగా మరిన్ని చర్చలు చేయాలి. ఈ క్రమంలో నదీ జలాల పంపిణీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ విషయమై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత లోతుగా చర్చలు సాగాలి. నిజానికి సమస్య ఎక్కడుందో ఆలోచించాలి. ప్రజలకు తాగునీరు, సాగు అవసరాలు, జల విద్యుత్తు, పారిశ్రామిక అవసరాలు... ఇలా నీటి వినియోగ ప్రాధాన్యతలు అంతర్జాతీయ సూత్రాలకు అనుగుణంగా నిర్ణయించబడి ఉన్నాయి. ఆయా నియమాలను పాటిస్తూ, ఏవైనా ప్రత్యేక పరిస్థితులు ఏర్పడితే సర్దుబాటు చేసుకొని పరస్పరంగీకారంతో ఉమ్మడి ప్రాజెక్టులను నిర్వహించుకోవాలి. అప్పుడు కృష్ణా, గోదావరుల్లో మనకు ఉన్నంత నీరును సద్వినియోగం చేసుకోవచ్చు.

## అటవీ సంపదను పునరుద్ధరణకు చర్యలు

**ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి**
**అప్పడే లక్ష్యం చేరుకోగలం**

**ఆదిలాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అధికారులు తెలిపారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని అటవీ అధికారులు తెలిపారు. పర్యావరన హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృకృథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు.



## గురువు అంటే జ్ఞాన ప్రసాదం !

**తిరుమల,జూలై10(జై భీమ్ న్యూస్):**

గురు పౌర్ణమి.. అంటే జ్ఞానాన్ని ప్రసాదించే గురువులకు కృతజ్ఞతగా జరుపుకునే పవిత్ర పండుగ. భారతీయ సనాతన ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత అత్యంత గౌరవనీయ స్థానం గురువుకే దక్కుతుంది. తల్లిదండ్రుల వద్ద మనం కేవలం కొన్ని విషయాలు మాత్రమే నేర్చుకుంటాం కానీ, మిగిలినదంత గురువు దగ్గరే ఎక్కువగా నేర్చుకుంటాం. అందుకే గురువును.. 'గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః' అని కొనియాడుతారు. మనిషి ఎంతగా పాజిటివ్ థింకింగ్ చేస్తే..మన శరీంరంలోని అవయవాలు అంతగా అనుకూలంగా ప్రతిస్పందిస్తాయి. లేకంటే వ్యతిరేక దిశలో పనిచేస్తాయి. ఇది అనుభవంతో పాటు, ఆచరణలో తెలుసుకున్న విషయాలు. ఇవన్నీ కూడా మనకు విద్యద్వారా గురువు తెలియచేస్తారు. కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ కూడా మన ఆరోగ్యాన్ని దెబ్బతీసే శత్రువులు. సంవత్సరాలుగా ఇవి మనలోనే ఉంటే... మనం శరీరం మందులకు లొంగని వ్యాధిగా తయారవుతుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటే వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. గురువులు మనలను సన్మార్గంలో నడిపించే చోదకశక్తి వంటివారు. 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటాం...కానీ మనం రోజూ కొద్దికొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతిరోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి. అప్పుడే స్వస్థత చేకూరుతుంది.

## ఓకే సినిమాగా బాహుబలి విడుదల

**అక్టోబర్ 31న విడుదలకు నిర్ణయం**
**పదేళ్ల జ్ఞాపకాలపై రాజమౌళి సంచలన ప్రకటన**

**హైదరాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్):**

బాహుబలి సినిమాతో తెలుగు ఇండస్ట్రీని హాలీవుడ్ రేంజ్ కు తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి.. ఈ మూవీ అభిమానులకు సర్ ప్రైజ్ ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన 'బాహుబలి' విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ఈ మూవీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. రెండు భాగాలను కలిపి ఒకే మూవీగా తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి: ది ఎపిక్' -టైటిల్ తో ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దగ్గుబాటి రానా,. అనుష్క శెట్టి, తమన్నా హీరోయిన్లుగా.. రమ్య కృష్ణ, నాజర్, సత్యరాజ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈమూవీ తొలి భాగం 'బాహుబలి: ది బిగినింగ్' జూలై 10, 2015న విడుదలైంది. రెండో భాగం 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలైంది. భారతీయ సినీ చరిత్రలోనే తొలిసారి రూ.వెయ్యి కోట్లు వసూల్ చేసిన చిత్రంగా ఈ మూవీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండు భాగాలు.. ఒకే సినిమాగా వస్తున్న 'బాహుబలి: ది ఎపిక్'ను చూసేందుకు ఎదురుచూస్తున్నట్లు- మూవీ లవర్స్, అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

# యూనివర్సిటీ భూములను కాపాడుకుందాం-భవిష్యత్ తరాలకు అందిద్దాం

**కేయూ భూములను కాపాడాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అన్యాక్రాంతమవుతున్న కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడాలని, యూనివర్సిటీ భూములకు హద్దులు నిర్మించి ప్రహరి గోడ నిర్మించాలని, గత నెల 17వ తారీఖున యూనివర్సిటీ పాలకమండలి యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గురువారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భారత్ బచావో రాష్ట్ర నాయకులు విశ్రాంత అధ్యాపకులు వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మంలు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం వివిధ అవసరాల దృశ్య కొంత భూమిని తీసుకున్నదని, కబ్జా కోరలు కొంత భూమిని ఆక్రమించారని ఇప్పుడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 20 నుండి 30 ఎకరాల వరకు భూములు తీసుకోవడం వలన యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు భూముల కొరత ఏర్పడుతుంది కావున యూనివర్సిటీ భూములను ఇతరత్రా అవసరాలకు వినియోగించకుండా భవిష్యత్తు యూనివర్సిటీ అవసరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన




ఉంది కావున యూనివర్సిటీ అధికారులు ఈ విషయమై దృష్టి సారించి అన్యాక్రాంతమవుతున్న భూముల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని వారన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల భాద్యులు పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివకుమార్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. అలాగే ఈ కార్యక్రమంలో డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయి, జశ్వంత్ లతో పాటు శేఖర్, సురేష్, నరేష్ లతో పాటు యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో గులాబీ జెండా ఎగరేద్దాం



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టి కృషితో మండలం లోని ప్రతి గ్రామంలో గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని మండల ఇంచార్జ్ గుజ్జ గోపాల్ రావు, మండల కన్వీనర్ తంపుల మోహన్ లు అన్నారు. గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మండలంలోని రాంనగర్, నందనం గ్రామాలలో కార్యకర్తల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... కాంగ్రెస్ ఆరు పథకాలు అని చేపి ప్రజలను మోసం చేసిందని, గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని త్వరలో జరిగే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఇంచార్జిలు వేణు, రాకేష్, జయశంకర్, జగపతి, రఘువంశీ, క్రాంతి, గ్రామ పార్టీ అధ్యక్షులు సుదర్శన్, దేవదాస్, అశోక్, రాజేంద్రప్రసాద్, ఎస్ కే. జిందా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోం..

**కాకతీయ యూనివర్సిటీ విద్యా సంఘాల ఐక్యకాచరణ కమిటీ**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను స్వాగతిస్తున్నామని కాకతీయ యూనివర్సిటీ వీ.సి వైస్ చాన్సలర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకొస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అడ్డుకుంటే ఊరుకునేది లేదన్నారు. బి.ఆర్.ఎస్.వి విద్యార్థి సంఘం పేద విద్యార్థుల భవిష్యత్తు ను పక్కనపెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూల్ పై రాజకీయం చేసి అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి యూనివర్సిటీ భూములను కబ్జాలు జరిగింది బిఆర్ఎస్ ప్రభుత్వం సమయంలోనే జరిగిందన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలు తీసుకొచ్చి ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అన్నారు. ఇన్ని ఘనకార్యాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘానికి యూనివర్సిటీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఇప్పటికైనా వారి పద్ధతిని మార్చుకొని పేద విద్యార్థుల భవిష్యత్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకొస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు స్వాగతించాల్సిందిగా వారు కోరారు. తక్షణమే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు యూనివర్సిటీ అధికారులు స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని విద్యార్థి సంఘాల ఐక్యకారి చరణ కమిటీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పి.డి.ఎస్.యూ డి.సారయ్య, వంశీ కృష్ణ, టిజీవిపి మేడ రంజిత్ కుమార్ టి టి ఎస్ ఎఫ్ డా రాజునాయక్ టి ఎస్ ఎఫ్ కన్నం సునీల్ బి ఎస్ ఎఫ్ బొట్ల మనోహర్ కడపాక రాజేందర్ ఎ ఐ ఎస్ ఎఫ్ సాయి కృష్ణ బీసీ సంఘం సిహెచ్ సుమన్ ఎం వివి కేతపాక ప్రసాద్ ఎస్.ఎస్.బి.ఎం ఎం ప్రదీప్ ఎన్ఎస్ఎఫ్ జె. రవి యూ ఎస్ ఎఫ్ ఐ ఎం రాజు యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ అలువల కార్తీక్. రాకేష్ కృష్ణ లోక్ నాయక్ సౌరం రాహుల్ వర్ధన్ కేయూ పి.హెచ్.సి బి నాగరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ తీగల ప్రేమ్ కుమార్, కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వేగంగా ముందుకు పి4 లక్ష్యాలు

**అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

**18న అమరావతిలో ప్రముఖులతో డిన్నర్ మీటింగ్**

**అమరావతి,జూలై10(జై భీమ్ న్యూస్):**

పీ4 లక్ష్యాలను వివరించడం ద్వారా మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు సిద్దంగా ఉన్న అనేక వర్గాల వారిని ఒక తాటిపైకి తీసుకు వచ్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఆ క్రమంలో జులై 18వ తేదీన అమరావతిలో వీరిని డిన్నర్‌కు ఆహ్వానించాలని ఆలోచిస్తున్నారు. గురువారం రాజధాని అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో పీ4 – జీరో పావర్టీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన వ్యూహాంపై చర్చించారు. అందులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండేందుకు 18,332 మంది పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, ఉన్నత వర్గాల వారు ముందుకు వచ్చారని ఈ సమీక్షలో వివరించారు. అయితే వీరి ద్వారా 1,84,134 మంది బంగారు కుటు–ంబాలకు చేయూత అందనుందని సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండే వారిని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని తహసీల్దార్ వినతిపత్రం అందచేత



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ లో బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఐనవోలు తహసీల్దార్ కు వినతిపత్రం అందచేశారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామీణ,ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులకు గురవుతున్న కారణం చేత ప్రభుత్వమే వారికి పాఠశాల వారీగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఐనవోలు తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ డిమాండ్ ను వెంటనే నెరవేర్చకపోతే త్వరలో భారీ ధర్నాకు సిద్ధమవుతామని ఐనవోలు మండలం హనుమకొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల బీసీ ఎస్సీ ఎస్టీ జెఏసీ,నాయకులు కొత్తూరి ప్రవీణ్, కొత్తూరు కుమార్, నస్కూరి రాజేందర్, బరిగేల విష్ణు, కొత్తూరు జయపాల్,సాయి కుమార్,సొల్తి నిరంజన్ గౌడ్,సోల్తి రాజు గౌడ్ దితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగు శిక్షణ

**కృషి విజ్ఞాన కేంద్ర సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సౌమ్య, సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా. రాజు**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మమునూరు ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సహాయంతో జాతీయ ఆహార భద్రత పథకం భాగంగా అధిక సాంద్రత పత్తి సాగు పైన చెన్నారావుపేట మండలం, లింగగిరి గ్రామంలో శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్ర సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సౌమ్య, సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా. రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సౌమ్య మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు, పంట కాలం తగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు, యాంత్రీకరణ సాధ్యం అవుతుందని, కావున రైతులు ఈ పద్ధతిలో ప్రత్తి సాగు చేయాలని సూచించారు. ప్రస్తుత దశలో ప్రత్తి పంటలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు.తర్వాత సస్య రక్షణ విభాగం డా. రాజు శాస్త్రవేత్త గులాబీ రంగు పురుగు నివారించే పద్ధతులు, లింగాకర్షక బుట్టల పాత్ర, అధిక సాంద్రతలో సాగు చేయడం వలన గులాబీ పురుగు ఉధృతి నుండి పంటను కాపాడుకోవచ్చని సూచించారు. శాస్త్రవేత్తల బృందం రైతులు అడిగన ప్రశ్నలకు శాస్త్రీయ సలహాలను మరియు సమాధానాలు అందించారు. రైతులు సాల్మన్ ఈ పద్ధతిలో ప్రత్తి సాగు చే యదం వలన అధికంగా దిగుబడి వస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. సౌమ్య, డా. రాజు, యంగ్ ప్రొఫెషనల్ హర్ష రెడ్డి, సాయి చంద్, ఇతర రైతులు పాల్గొన్నారు.






# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ పార్టీ గెలుపుకై శ్రమిద్దాం**

**ప్రజాసేవకై నడుం బిగిద్దాం- ప్రజలతో నడుద్దాం**

**డా. బండి రజిని కుమార్ హాసన్ పర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు**



**హన్మకొండ జిల్లా(హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజినికుమార్ అధ్యక్షతన హసన్ పర్తి మండలంలోని సిద్దాపూర్, బైరాన్ పల్లి, హెచ్.సి.ఎన్ తండా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జగిరినది. ఈ సందర్భంగా హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మండల స్థానిక సంస్థల ఎన్నిక ఇంచార్జి కందుకూరి చంద్రమోహన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినికుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చినతరువాత ఎఒక్క మాటను నిజం చేయలేదని, ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసం కోలుపోయిందని అన్నరు. బిఆర్ఎస్ పార్టీకి విధేయుడిగా పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను ZPTC, ఎంపీటీసీలుగా సర్పంచులుగా గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలొ బైరన్ పల్లి, హరిచంద్ర నాయక్ తండా ఇంచార్జి 2వ డివిజన్ కార్పొరేటర్ లవుడ్యా రవినాయక్, సిద్దాపూర్ ఇంఛార్జి 65 కార్పొరేటర్ దివ్య రాజు నాయక్ మరియు నద్దునురి నాగరాజు కేయూ ఇంచార్జి జట్టి రాజేందర్ బొమ్మగాని వెంకటేష్ గౌడ్, సిద్దాపూర్, బైరన్ పల్లి మాజీ సర్పంచులు గడ్డం ఈశ్వరి, మాజీ సర్పంచ్ కుందురు సాంబారెడ్డి, మాజీ ఎంపీటీసీలు సారంగ ఫాని, కుమార స్వామి, గ్రామ అధ్యక్షులు బొక్క జనార్దన్, మధుకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ములకలపెల్లి జయశంకర్, శ్రీనివాస్ రెడ్డి, పిడుగు రాజేందర్, కావాటి రాజేందర్, ఎండీ. యకు పాషా , యూత్ అధ్యక్షుడు సూదుల దేవేందర్ రెడీ, కవేటి నాగరాజు, ఎండీ. రఫీ, ఆర్.కుమార్ హరిచంద్ర నాయక్ తండా తండా మాజీ సర్పంచ్ మోగిలి, మాజీ డైరెక్టర్ రాజు నాయక్, ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

**హైదరాబాద్,జూలై10(జై భీమ్ న్యూస్):**

ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్–కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటినుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో పాటు– కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతా దృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# భద్రకాళి అమ్మావారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ






**వరంగల్ జై భీమ్ న్యూస్**

శ్రీ భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నేడు అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖకి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూజించిన మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు.

# అంబాలలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని అయిలయ్య గౌడ్**



**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ నిధి నుండి అంబాల గ్రామానికి చెందిన బోయినీ రాజుకుమార్ రూ. 30వేల రూపాయలు, జమ్మికుంట గ్రామానికి చెందిన కొరపల్లి అనిల్ కి రూ 60వేల రూపాయలు చెక్కులు పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని అయిలయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో అంకటి వేంకటేశ్వర్లు, కుమ్మరి నాగరాజు బొల్ల సాగర్ జనుగానీ వీరాస్వామి, దేశిని వీరయ్య, కుమ్మరి కృష్ణ, జేరుపోతుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట ఆర్ఓబి పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**నిర్మాణ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం కాజిపేట ఫాతిమా నగర్ సమీపంలో కొనసాగుతున్న ఆర్ఓబి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన ఆర్ఓబి నిర్మాణ పనులను, ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గురించి ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 72 మీటర్ల బోస్ట్రింగ్ గడ్డర్స్ ఒకవైపు పూర్తయిందని, మరొకవైపు పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆర్ఓబి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రియుడి మోజులో పడి తల్లితో కలిసి కన్నతండ్రిని హత్య చేసిన కూతురు

**వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని దారుణం**
**కల్లులో నిద్రమాత్రలిచ్చి, దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య**
**క్యాబ్‌లో తరలించి ఎదులాబాద్ చెరువులో పడేసిన వైనం**
**సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు**
**ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**

**హైద్రాబాద్ జై బీమ్ న్యూస్**





వివాహేతర బంధానికి అడ్డు వస్తున్నాడనే కోపంతో తల్లితో కలిసి తండ్రినే హతమార్చిందో కూతురు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్‌కేసర్‌లో జరిగిందీ ఘటన. హత్య అనంతరం ఏమీ తెలియనట్టు సినిమాకు వెళ్లి, అర్ధరాత్రి శవాన్ని చెరువులో పడేసి తమ నేరాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 7న ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ చెరువులో గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. మృతదేహంపై గాయాలు ఉండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడిని హైదరాబాద్ కవాడిగూడకు చెందిన వడ్లూరి లింగం (45)గా గుర్తించారు. విచారణలో భాగంగా పోలీసులు లింగం భార్య శారద (40), కుమార్తె మనీషా (25)ను ప్రశ్నించారు. కల్లు తాగే అలవాటున్న లింగం అందరితో గొడవపడి ఈ నెల 6న ఇంటి నుంచి వెళ్లిపోయాడని వారు తెలిపారు. వారి మాటలపై అనుమానం వచ్చిన పోలీసులు, చెరువు సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించగా అసలు నిజం బయటపడింది. పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మృతుడి కుమార్తె మనీషాకు వివాహమైనప్పటికీ, భర్త స్నేహితుడైన మహ్మద్ జావీద్ (24)తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం తెలియడంతో భర్త ఆమెను వదిలేశాడు. దీంతో మనీషా తన ప్రియుడితో కలిసి మౌలాలీలో నివసిస్తోంది. ఈ బంధాన్ని తండ్రి లింగం తీవ్రంగా వ్యతిరేకించాడు. మరోవైపు, భర్త తనను కూడా అనుమానించి వేధిస్తున్నట్టు శారద కుమార్తెతో చెప్పుకుని బాధపడింది. దీంతో తండ్రిని అడ్డు తొలగించుకోవాలని మనీషా నిర్ణయించుకుంది. పథకం ప్రకారం ఈ నెల 5న నిద్రమాత్రలను తల్లికి ఇవ్వగా, ఆమె వాటిని కల్లులో కలిపి లింగంకు ఇచ్చింది. అతను గాఢ నిద్రలోకి జారుకున్నాక, ప్రియుడితో కలిసి దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. హత్య అనంతరం నిందితులు ముగ్గురూ కలిసి సెకండ్ షో సినిమాకు వెళ్లారు. అనంతరం ఓ క్యాబ్ బుక్ చేసి, లింగం మృతదేహాన్ని కారులో ఎక్కించారు. డ్రైవర్‌కు అనుమానం రాగా, అతను ఎక్కువగా కల్లు తాగి మత్తులో ఉన్నాడని నమ్మించారు. ఎదులాబాద్ చెరువు వద్దకు మృతదేహాన్ని తీసుకెళ్లి నీటిలో పడేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నేరాన్ని నిర్ధారించిన పోలీసులు.. శారద, మనీషా, జావీద్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఐదుగురు పేకాట రాయుళ్ల ఆరెస్టు

**ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్**






**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అయోధ్య పురం రైల్వే గేట్ వద్ద ఉన్న ఎంఎన్ఆర్ నగర్ నందు ఉన్న ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగ వెంటనే మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా అక్కడ 5గురు వ్యక్తులు పేకాట ఆడుతుపట్టుబడినారు. వారి వద్ద నుండి 72,500/- రూపాయలు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ అతని సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# సింగరేణికి కోటిన్నర నష్టం, ఒక్కరోజు సమ్మె తీరని నష్టం

**ఆదిలాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**



బెల్లంపల్లి ఏరియా కైరిగూడ ఓపెన్ కాస్టో బుధవారం ఒక్కరోజు జరిగిన సమ్మె మూలంగా సంస్థకు రూ. కోటిన్నర నష్టం జరిగిందని జీఎం విజయభాస్కర్రెడ్డి బుధవారం తెలిపారు. కార్మికులు సుమారు రూ. 85 లక్షలు వేతనాల రూపంలో నష్టపోయారని చెప్పారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు సమ్మెలో సింగరేణి కార్మికులు కూడా పాల్గొన్న విషయం తెలిసిందే.

# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారిచే 413వ రోజు అన్నదాన కార్యక్రమం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న దంపతుల కుమార్తె మంతూర్తి సాన్విక పుట్టినరోజు సందర్భంగా మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 413వ రోజు ఆశీర్వాద భోజనం అన్నదాన (అన్న ప్రసాదం) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న, మంతూర్తి సాన్విక, మంతూర్తి రియాన్షి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీల క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశాలు



**మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**మహబూబాబాద్ జిల్లా(పెద్దవంగర) జై భీమ్ న్యూస్**

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్యక్షతన సీనియర్ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీల క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు. తెలంగాణలో ఒక పెద్ద బ్లాక్మెయిల్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు. రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. కేసిఆర్ దూరదృష్టితో రైతులు సుభిక్షంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే..!! పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి..! నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలు, నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 80% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్, సోషల్ మీడియా నాయకుల సమావేశం ఏర్పాటు చేసి అందరూ కలసి గట్టిగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను తిప్పి కొట్టే విధంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా నాయకులు, మండల గ్రామ ముఖ్య నాయకులు, యూత్ అండ్ సోషల్ మీడియా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముజీబ్ జన్మదిన వేడుకలు




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

టీ ఎన్ జీ ఓస్ యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుస్సేనీ పుట్టిన రోజు వేడుకలు కలెక్టరేట్ లోని టీ ఎన్ జీ ఓస్ భవన్ లో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, జిల్లా బాధ్యులు రామ్ ప్రసాద్, సురేష్, రాజేష్ ఖన్నా, అశోక్, భారత్, పృథ్వి, మెహబూబ్, సుధాకర్, హమీద్, మన్సూర్, నికిల్, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి మాజీ ఎంపీ రాజా రామ్‌ని శాలువతో సత్కరించిన బి.ఎస్.పి వరంగల్ జిల్లా నాయకులు



**జై భీమ్, జూలై 10 వరంగల్**

గురువారం బహుజన్ సమాజ్ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ ఉత్తర ప్రదేశ్ మాజీ ఎంపీ రాజ్యసభ రాజా రామ్ ని రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు కాజీపేట రైల్వే స్టేషన్ లో కలవడం జరిగింది అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు వస్కుల ప్రవీణ్ కుమార్, జన్ను అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోలేపాక శ్రీధర్, వస్కుల కుమారస్వామి పాల్గొన్నారు.

## భార్యను తొక్కి చంపేసిన కిరాతకుడు

బెంగళూరు : ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దారుణానికి తెగించాడు. తన భార్య మెడపై కాలుతో తొక్కి చంపేశాడు. ఈ సంఘటన బెంగళూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీనివాసపూర్‌లో పద్మజ-హరీష్ కుమార్ అనే దంపతులు నివసిస్తున్నారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తుండగా భార్య ఓ ప్రైవేటు- కంపెనీలో జాబ్ చేస్తోంది. హరీష్ గత కొన్ని నెలల నుంచి జాబ్ మానేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. దంపతుల మధ్య గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. షాపింగ్‌కు వెళ్లొచ్చిన భార్యతో భర్త గొడవకు దిగాడు. దంపతులు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకోవడంతో భార్య గొంతునులిమిన నెట్టేశాడు. ఆమె కిందపడిన వెంటనే మెడపై కాలుతో తొక్కడంతో ఊపిరాడక భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఎసిబికి చిక్కిన నిమ్జ్ అధికారులు

సంగారెడ్డి : జిల్లాలో అవినీతి నిరోధక శాకు రెండు పెద్ద అవినీతి తిమింగళాలు చిక్కాయి. గురువారం జహీరాబాద్ లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్ జోన్(నిమ్జ్) అధికారులు ఎసిబి వలలో పడ్డారు. నిమ్జ్ డిప్యూటీ- కలెక్టర్ రాజు, డిప్యూటీ- తహసీల్దార్ సతీశ్ లు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టు-బడ్డారు. భూసేకరణ పరిహారం చెక్కులు ఇచ్చేందుకు లంచం అధికారులు డిమాండ్ చేయడంతో బాధితరులు ఎసిబిని ఆశ్రయించారు. దీంతో పక్క ఎ÷-లాన్ ప్రకారం.. బాధితుల నుంచి 65 వేల రూపాయలు లంచంగా తీసుకుంటు-ండగా అధికారులు రాజు, సతీశ్ లను ఎసిబి పట్టు-కుంది. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు విచారిస్తున్నారు.

## నోయిడా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

నోయిడా : నోయిడా సెక్టార్ 8లోని ఒక రసాయన కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఫ్యాక్టరీ ఆవరణ నుండి పెద్ద ఎత్తున దట్టమైన పొగలు ఎగసిపడటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురియ్యారు. భారీగా మంటలు చెలరేగుతుండటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక దళాలు హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించాయి. అగ్నిమాపక దళం తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినట్లు- అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కార్మికులను చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

**మలేరియా,డెంగ్యూల ప్రభావం**

**శ్రీకాకుళం,జూలై10(జై భీమ్ న్యూస్):**

యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాదితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.

## గురుగ్రామ్‌లో కుంభవృష్టి

**రహదారులు జలమయం..ఇంటికే పరిమితమైన జనం**

**న్యూఢిల్లీ,జూలై10(జై భీమ్ న్యూస్):**

భారీ వర్షాలతో గురుగ్రామ్ జలమయం అయింది. పలు ప్రాంతాలలో మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. దీనితో వేలాది మంది ఇళ్లకు పరిమితం కావల్సి వచ్చింది. గురువారం గురుగ్రామ్‌లో అధికారులు జాగ్రత్త చర్యలకు సూచనలు వెలువరించారు. కార్పొరేట్ ఆఫీసులు, ప్రైవేటు- సంస్థల ఉద్యోగులు ఇంటి నుంచే పనికి దిగారు. ఈ ఆకాశహార్మాల నగరంలో అనేక చోట్ల నీరు నిలిచిపోయింది. ట్రాఫిక్ ఆగింది. నగరపు దక్షిణ ప్రాంతపు రహదారిపై బీరు సీసాలతో వెళ్లుతున్న ట్రక్కు గుంతలు పడ్డ రోడ్డులో కూరుకుపోయింది. దీనితో బీరు బాటిల్స్‌ను రక్షించుకునేందుకు డ్రైవర్ ప్రయత్నించాల్సి వచ్చింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. ప్రాంతానికి చేరుకున్న క్రేన్ సాయంతో అతి కష్టం మీద ట్రక్కును పైకి లాగారు. పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కొన్ని ప్రైవేటు- విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాయి. బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో వర్షం ఆరంభం అయింది. రాత్రింతా పడుతూనే ఉంది. 12 గంటల వ్యవధిలో నగరంలో 133 మిమిల వర్షపాతం రికార్డు అయిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతానికి ఐఎండి ఆరంజ్ అలర్ట్ వెలువరించింది. ఇక్కడి జాతీయ రహదారులలో ఆరు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయింది. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సరిగ్గా పనిచేయడం లేదని, అందుకే పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని నగర ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్థితిని తెలిపే ఫోటోలను పెట్టారు. హర్యానాలోని ఇతర ప్రాంతాలు అంబాలా, హిసార్, కర్నాల్ , రొహతక్ , భివానీలలో కూడా భారీ వర్షాలు పడ్డాయని అధికారులు తెలిపారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

**మూడు గేట్లు ఎత్తి నీటి విడుదల**

**శ్రీశైలం,జూలై10(జై భీమ్ న్యూస్):**

కృష్ణ బేసిన్‌కు వరద ప్రవాహం యధావిధిగా కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయానికి 1,62 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుండగా శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన ఉన్న జూరాల12 సుంకేసుల ప్రాజెక్టు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలంకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంనకు లక్ష అరవై వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో కొనసాగుతుండడంతో ప్రాజెక్ట్ మూడు గేట్లను ఎత్తి దిగువ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వైపుకు 81 వేల క్యూసెక్కులు కుడి ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 67 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండడంతో నాగార్జునసాగర్ కు మొత్తం 1లక్ష 48 వేల క్యూసెక్కుల నీటిని వదులు తున్నారు. ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ను కురుస్తున్న వర్షాలకు జూరాల ఎగువన ఉన్న అలమట్టి నారాయణపూర్ ప్రాజెక్టులకు ఇన్ ఎ÷-లో సాగుతుంది. నారాయణపురం డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు ఒక లక్ష పదివేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నడంతో 12 గేట్ల ఎత్తి శ్రీశైలం వైపుకు వెళుతున్నారు. జూరాలలో ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం మరో 29వేల కేశకులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజ్ కి ఎక్కువ తుంగభద్ర నది నుంచి 55 వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపుకు 52 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ఆధారపడిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 1600 కి శక్తుల నీరు ఎత్తిపోస్తుండగా... రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా 20వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 215 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202 టిఎంసిల మేర నీరు నిలువ ఉంది. అడుగులలో 885 అడుగులకు గాను 882.70 అడుగులలో నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో ఇంతే స్థాయిలో నీటిని నిలువ ఉంచుతూ శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు- ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి అనుగుణంగా గేట్లు- తెరుస్తూ మూస్తూ వస్తున్నారు. గురువారం మూడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో వారం రోజుల పాటు- ఇదే మోతాదులో కృష్ణా బేసిన్ కు వరద కొనసాగే అవకాశాలు ఉన్నట్లు- అధికారులు అంచనా వేస్తున్నారు.

## నెల్లూరుకు దాడు సంస్కృతి పరిచయం

**తానెక్కడికీ పారిపోలేదని..నెల్లూరులోనే ఉన్నా**

**ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై నల్లపురెడ్డి విమర్శలు**

**నెల్లూరు,జూలై10(జై భీమ్ న్యూస్):**

నెల్లూరుకు కూడా దాడుల సంస్కృతి తీసుకుని వచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మరోసారి విమర్శలు చేశారు. డబ్బుందన్న అహంకారంతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇలాంటి దాడులు చేయిస్తుందన్నారు. దాడులు చేసే సంస్కృతిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లాకు పరిచయం చేశారని విమర్శించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని, ఇప్పుడే వచ్చి అరెస్టు చేసుకోవచ్చున్నారు. తాను నెల్లూరు వదిలి వెళ్లి ఎక్కడో దాక్కున్నట్లు చెప్పడం హాస్యాస్పదం అని ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరులో మీడియాతో మాట్లాడారు. 'నాది నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి బ్లడ్. భయపడటం మా బయోడేటాలోనే లేదు. కేసులకు, అరెస్టులకు భయపడే మనస్తత్వం నాది కాదు. నేను నెల్లూరు వదిలి వెళ్లి ఎక్కడో దాక్కున్నట్లు- ప్రచారం చేస్తున్నారు. చేతికి నొప్పి ఉంటే చెన్నైలోని చికిత్స చేయించుకుని వచ్చా. ఆస్పత్రికికి వెళ్తే.. నేను పారిపోయినట్లు- ప్రచారం చేశారు. ప్రసన్న కాళ్లు, చేతులు కట్టేసి.. తన కాళ్ల కింద పడేయ్యమని ప్రశాంతి రెడ్డి చెప్పారట. నేను ఇప్పుడు ఇంట్లోనే ఉన్నా, ఎవరోస్తారో రండి. మా ఇంటిపై దాడికి వచ్చిన వారి వీడియోలు ఉన్నాయి. పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని ప్రసన్న కుమార్ రెడ్డి కోరారు. కోవూరు నియోజకవర్గం పడుగుపాడులో జరిగిన వైసీపీ సమావేశంలో టీ-డీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి వ్యక్తిగత దూషణలు చేశారు. ప్రసన్న వ్యాఖ్యలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఖండించారు. ఎమ్మెల్యే ప్రశాంతి నెల్లూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ప్రసన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ మరుసటి రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రసన్న నివాసంపై దాడికి పాల్పడ్డారు. ఇంటిలోని ఫర్నీచర్ సహా పలు కార్లు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

జై భీమ్

# పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్





### ధనుష్ మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ-వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు-కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది. తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు- తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ- మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక మేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అ యితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కార్తీ కొత్త సినిమా మార్షల్

తమిళ హీరో కార్తీ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజిగా ఉన్నాడు. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ సెపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అటు తమిళ్ తో పాటు ఇటు తెలుగులోను కార్తీ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. కార్తీ నటించిన యుగానికి ఒక్కడు, ఖైదీ, ఊపిరి, ఆవారా, ఖాకి, సర్దార్ వంటి సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచాయి. కార్తీ సినిమా అంటే మినిమం గ్యారెంటీ- అనే అభిప్రాయం సినిమా ప్రేక్షకుల్లో ఉంది. ప్రస్తుతం సర్దార్ కు సీక్వేల్ సర్దార్ 2 తో పాటు- మరో సూపర్ హిట్ ఖైదీ కి సీక్వేల్ ఖైది 2లో నటిస్తున్నాడు కార్తీ. ఇక ఇప్పుడు మరో సినిమా చేస్తున్నాడు. కార్తీ కెరీర్ లో 29వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు 'మార్షల్' అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తూ అఫీషియల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. నేడు చెన్నైలో పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాకు కోలీవుడ్ సూపర్ హిట్ సినిమా తనక్కారన్ డైరెక్ట్ చేసిన యంగ్ దర్శకుడు 'తమిళ' దర్శకత్వం వహిస్తున్నాడు. యంగ్ సెన్సషన్ సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో నిర్మించాలని ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా కథ రామేశ్వరం నేపథ్యంలో సాగుతుండడం మెజారిటి పోర్షన్ సముద్రం లొకేషన్స్ షూట్ చేయాల్సి ఉందట. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న మార్షల్ సినిమాను డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.





# విజయ్ సేతుపతి..మూవీ తెలుగులో సార్ మేడమ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే తమిళంలో టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఈ టీజర్‌లో విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ మధ్య ఉండే కెమిస్ట్రీని చూపించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో యోగిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# రామయణంలో బిగ్ బి అమితాబ్ వాయిస్ ?

ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు- తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్‌ఓవర్ ఇవ్వనున్నట్లు- టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటు-డు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటు-న్నారని అన్నారు. యశ్ ఆ పాత్రలో వందశాతం న్యాయం చేస్తారని తెలిపారు. మనమంతా అతడి కోసం ఎదురుచూడాలని పోస్ట్ పెట్టారు. దీనిపై యశ్ స్పందించారు. 'ధన్యవాదాలు సర్. రామాయణం.. అన్ని భావాలకు అతీతమైన కావ్యం' అని రిప్లై పెట్టారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా దీని గ్లింప్స్ విడుదలైన నేపథ్యంలో రణ్‌బీర్ ఎంపికపై గతంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్‌గా మారాయి. 'రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నటనలో ఆయనతో ఎవరూ పోటీ- పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. రెండు భాగాలుగా ఇది రానుంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM